మీ గళం.. మా కలం..!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న **నమస్తే హైదరాబాద్** తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :241 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 30-01-2025 పేజీలు :4 వెల : 2రూ


## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు.



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగి కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కోసం రూ.16,300 కోట్లు కేటాయించారు. ఇందులో భాగంగా 24 విలువైన ఖనిజాల తవ్వకాలకు ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించారు.16,300 కోట్ల విలువైన మినరల్ మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం(జనవరి 29) ప్రకటించారు. దీంతో పాటు సీ కేటగిరీ హెవీ బెల్లం నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ఎక్స్ మిల్ ధరను లీటరుకు రూ.56.28 నుంచి రూ.57.97కు పెంచేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.2022-23 ఇథనాల్ సరఫరా సంవత్సరం (నవంబర్-అక్టోబర్) నుండి ప్రభుత్వం నిర్ణయించిన ఇథనాల్ ధరలను పెంచలేదు. చెరకు రసం, బి-భారీ బెల్లం, సి-భారీ బెల్లం నుండి ఉత్పత్తి చేసిన ఇథనాల్ ధరలు వరుసగా లీటరుకు రూ.65.61, రూ.60.73, రూ.56.28గా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ధరలు సవరిస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కాగా, ఇవాళ చక్కెర, ఇథనాల్‌కు సంబంధించిన కంపెనీల షేర్లు భారీగా వృద్ధి చెందాయి.

## ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ మాస్టర్ ప్లాన్



భారతీయ జనతా పార్టీ.. పలు రాష్ట్రాల్లో అవలంభించిన గెలుపు ఫార్ములాను ఢిల్లీ గల్లీలో అమలు చేయబోతోంది. ఏపీ సెంటిమెంట్‌తో ఢిల్లీలో కూడా తిరుగులేని విక్టరీ కొట్టాలని భావిస్తోంది బీజేపీ అధిష్ఠానం.. సార్వత్రిక ఎన్నికల ప్రభంజనం తర్వాత మహారాష్ట్రలో మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 132 స్థానాల్లో గెలిచి బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ ఫలితాలు మోదీకి ఎంతో శక్తినిచ్చాయి. విడిపోతే అంతర్ధానమైపోతాం.. ఒక్కటిగా ఉంటే సురక్షితంగా ఉంటాం అనే నినాదాలతో పాటు బంగ్లాదేశ్ చొరబాటుదారుల సమస్యను బలంగా లేవనెత్తారు. వీటితో పాటు ఏపీలో కూటమి నేతల ప్రచారం బాగా కలిసొచ్చింది. ఇలా అన్నీ కలిసి మహాయుతి కూటమికి తిరుగులేని

2లో

## చాలా బాధాకరం..





మహా కుంభమేళా.. ఆపై మౌని అమావాస్య.. ఇవాళే ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానం ఆచరించాలన్నది భక్తుల ఆరాటం. అందులోనూ సంగం ఘాట్‌కు వెళ్లాలన్న ప్రయత్నం. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగింది. అక్కడి తొక్కిసలాటలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని సమచారం.. దీనిపై యుపీ సర్కారు అధికారిక ప్రకటన చేయలేదు.. కానీ పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు.. వివిధ ఆస్పత్రుల్లో పదుల సంఖ్యలో బాధితులు చికిత్స పొందుతున్నారు. మహాకుంభ్ సంగం ఘాట్ వద్ద జరిగిన తొక్కిసలాటలో 17 మంది వరకు మృతి చెందినట్లు సమాచారం.. అర్ధరాత్రి తర్వాత.. సంగం ఘాట్ దగ్గర విపరీతమైన రద్దీతో క్యూలైన్‌లో ఒక్కసారిగా తోపులాట జరిగింది.. బారికేడ్ విరగడంతో పక్కనే నిద్రిస్తున్నవారిపై జనం పడిపోయారు. తొక్కిసలాట, హాహాకారాలతో భయానక పరిస్థితులు ఏర్పడ్డాయి.. సెక్టార్-4లో తెల్లవారు జామున ఒంటి గంట 30 నిమిషాలకు తొక్కిసలాట జరిగింది. స్వరూప్ రాణి ఆసుపత్రికి మృతదేహాలను తరలించారు. మృతుల్లో పిల్లలు, మహిళలే ఎక్కువ మంది ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మృతుల సంఖ్యపై మాత్రం యూపీ సర్కార్ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.. ప్రయాగ్‌రాజ్ తొక్కిసలాటపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ఉదయం నుంచి యూపీ సీఎం యోగితో 4 సార్లు మాట్లాడారు ప్రధాని మోదీ.. సహాయ చర్యలు, వైద్య సేవలపై ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు.. ఈ తరుణంలో తొక్కిసలాట ఘటన చాలా బాధకరం అంటూ

2లో

## సీఎం రేవంత్ రెడ్డి కీలక సమావేశం..



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కీలక సమావేశం నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయం దగ్గర పడడంతో సీఎం కసరత్తు చేస్తున్నారు. ఈరోజు ఉదయం 11 గంటలకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంట్రల్లో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు, బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ తదితరులు హాజరుకానున్నారు. కాగా సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి ఫిబ్రవరి 1 నాటికి ఏడాది పూర్తి అవుతుంది. పంచాయతీల్లో ఏడాదిగా ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఫిబ్రవరిలో స్థానిక ఎన్నికల కోసం రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు చేస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై తర్జన భర్జన పడుతోంది.

బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. ఇప్పటికే కమిషన్ నివేదికను సిద్ధం చేసింది. బుధవారం జరిగే సమావేశంలో నివేదిక ఇచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత రిజర్వేషన్లపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయం తర్వాత ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికల నిర్వహణపై ఈరోజు సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## ఉస్మానియా ఆస్పత్రిని తరలిస్తే తప్పేంటి..



హైదరాబాద్: అఫ్జల్‌గంజ్‌లో ఉన్న ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ పోలీస్ స్టేడియానికి తరలిస్తే తప్పేమిటని హైకోర్టు ప్రశ్నించింది. దానిని తరలించాలన్న ప్రభుత్వ నిర్ణ యం సరికాదని పేర్కొంటూ గౌలిగూడకు చెందిన మునుకుంట్ల ఆనంద్‌గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో సీఎం రేవంత్‌రెడ్డిని వ్యక్తిగత హోదాలో ప్రతివాదిగా చేర్చారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. ముఖ్యమంత్రిని ప్రతివాదుల జాబితాలో ఎందుకు చేర్చారని, ముందుగా దానిని తొలగించాలని ఆదేశించింది. ఆస్పత్రి తరలింపు వ్యవహారంపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. వందేళ్లపైగా చరిత్ర ఉన్న ప్రస్తుత భవనం సరిగా లేదని హైకోర్టునే తరలిస్తున్నారని, అలాంటప్పుడు ఆస్పత్రిని తరలిస్తే తప్పేంటని వ్యాఖ్యానించింది. తదుపరి విచారణ ఫిబ్రవరి 18కి వాయిదా పడింది.

## 7 నెలలుగా నడవలేదు.. కూర్చోలేదు.. పడుకోలేదు.. సునీతా విలియమ్స్..





బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో గతేడాది జూన్ 5న తోటి వ్యోమగామి బచ్ విల్మోర్‌తో ఐఎస్ఎస్ (%×యా%)కు చేరుకున్నారు భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్. 8 రోజుల మిషన్ కోసం అంతరిక్షి కేంద్రానికి వెళ్లిన ఆమె సాంకేతిక సమస్యలు వల్ల నెలల తరబడి అక్కడే చిక్కుపోయారు. నిజానికి గతేడాది జూన్ 14నే వ్యోమగాములు ఇద్దరూ భూమికి చేరాల్సి ఉన్నా.. వారిని భూమికి తిరిగి రప్పించే విషయమై ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వస్తోంది నాసా. అంతరిక్ష కేంద్రం నుంచి తమ పరిస్థితిపై తరచూ అప్‌డేట్స్ ఇస్తూ వస్తున్న సునీతా విలియమ్స్.. తాజాగా ఓ షాకింగ్ విషయం చెప్పారు. ఏడు నెలలుగా అంతరిక్షంలో నడవలేదు.. కూర్చోలేదు.. పడుకోలేదు.. అని చెప్పడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా ఇద్దరు వ్యోమగాములను సురక్షితంగా భూమికి తీసుకురావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పేస్‌ఎక్స్‌ని కోరినట్లు మస్క్ వెల్లడించారు.

## పంచాయితీ ఎన్నికలపై ప్రభుత్వం తర్జన భర్జన

హైదరాబాద్, జనవరి 29: పంచాయితీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జనభర్జనకు గురవుతోంది. డెడికేషన్ కమిషన్ రిపోర్ట్ వచ్చిన

2లో

## మేయర్ సంచలన నిర్ణయం..



హైదరాబాద్: త్వరలో జరిగే గ్రేటర్ ఎన్నికల్లో తాను తిరిగి కార్పొరేటర్‌గా పోటీ చేయడం లేదని జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిస్పష్టం చేశారు. 'మేయర్‌గా, నగర ప్రథమ పౌరురాలిగా ఎంతో విజయవంతంగా పని చేశాననే సంతృప్తితో ఉన్నాను. అందుకే మరోసారి పోటీ చేయబోవడం లేదు.. కొత్త వారికి కూడా అవకాశాలు రావాలి కదా..' అని అన్నారు.

మంగళవారం ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్‌లో రూ.1.98 కోట్లతో నిర్మిస్తున్న వైకుంఠధామానికి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతాముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.

## టూరిజంపై ఫోకస్.



హైదరాబాద్, జనవరి 29: సమ్మక్క - సారలమ్మ జాతర జరిగే సమయంలో భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా రెవెన్యూ, ఫారెస్ట్, టూరిజం డిపార్ట్‌మెంట్లు సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్న ఆ యా శాఖల ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ జాతరతో పాటు

2లో

## పాకిస్తాన్ టెర్రరిస్టులతో వరంగల్‌కు సంబంధం..



వరంగల్: వరంగల్‌లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ ఉగ్రవాదుల తో లింకులు ఉన్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు గుప్పుమన్నాయి. ఉగ్రవాదుల కదలికల ప్రచారంతో వరంగల్‌లో తీవ్ర కలకలం రేగుతోంది. వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ మేరకు అతన్ని చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈనెల 25న శ్రీలంకకు వెళ్తుండగా.. జక్రియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడు జక్రియా బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. అతనికి కొన్నేళ్లుగా పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

# ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ మాస్టర్ ప్లాన్

విజయాన్నందించాయి. ఎన్డీఏ సంఖ్యా బలంలో కీలకంగా టీడీపీ, జనసేన.. వేర్వేరు రాష్ట్రాల్లో ఎన్డీఏ గెలుపు కోసం తమవంతు పాత్రను పోషిస్తున్నాయి. మరత్వాడా, విదర్భ, పశ్చిమ మహారాష్ట్ర ప్రాంతాల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో బీజేపీ అధిష్ఠానం ప్రచారం చేయించింది. మొత్తం ఐదు బహిరంగ సభలు.. రెండు రోడ్ షోలకి ప్లాన్ చేసింది. తెలుగువాళ్లు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతాల్లో పవన్‌తో ప్రచారం చేయించి ఓట్లను రాబట్టుకోవడంలో సక్సెస్ అయింది. సీఎం చంద్రబాబు ప్రచారానికి వెళ్లాల్సి ఉన్నా ఆఖరి నిమిషంలో మహారాష్ట్ర పర్యటన రద్దు రద్దయింది. సెంటిమెంట్‌గా భావిస్తోన్న బీజేపీ అధిష్ఠానం.. చంద్రబాబు, పవన్ ప్రచారం..

ఏపీలో కూటమి నేతలు మహారాష్ట్రలో ప్రచారానికి వెళ్లడం.. అక్కడ విజయం సాధించడాన్ని బీజేపీ సెంటిమెంట్‌గా భావిస్తోంది. ఇప్పుడదే సెంటిమెంట్‌ను ఢిల్లీలోనూ ప్రయోగించాలనుకుంటోంది. హస్తినలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార, విపక్ష పార్టీలు ఎన్నికల ప్రచారంలో మునిగిపోయాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు హామీల వర్షం కురిపిస్తున్నాయి. ఈ క్రమంలో బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ సీఎం చంద్రబాబును ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో దింపబోతుంది. ఫిబ్రవరి 1న ఢిల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు చంద్రబాబు. తెలుగువాళ్లు నివసించే ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయబోతున్నారు.

అలాగే పవన్ కల్యాణ్ కూడా ప్రచారంలో పాల్గొంటారని తెలుస్తోంది. బహిరంగ సభలు, రోడ్ షోలు ఎక్కడెక్కడ ఎలా ఉండాలన్న దానిపై త్వరలో క్లారిటీ రానుంది. కూటమి నేతల ప్రచారం మహారాష్ట్రలో వర్కవుట్ అయినట్టే ఢిల్లీలోనూ కలిసొస్తుందని బీజేపీ అధిష్ఠానం లెక్కలేసుకుంటోంది.

## వేయి గొంతులు లక్ష డప్పులు ఫణిగిరి గ్రామ శాఖ అధ్యక్షులుగా సంపతి నర్సయ్య ఎన్నిక

**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 29)**

వేయి గొంతులు లక్ష డప్పులు ఫణిగిరి గ్రామ శాఖ అధ్యక్షులుగా సంపతి నర్సయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్సి వర్గీకరణ కోసం ఫిబ్రవరి 7 వ తారీఖున హైదరాబాదులో జరిగే వేయి గొంతులు లక్ష దప్పులు కార్యక్రమంలో భాగంగా ఫణిగిరి గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా సంపతి నరసయ్య,ఉపాధ్యక్షులుగా పంది యాదగిరి, అందే శ్రీను, ప్రధాన కార్యదర్శిగా మందుల వెంకన్న, కోశాధికారిగా ఆకారపు శ్రీను, కార్యదర్శిగా తీగల వంశీ, ప్రచార కార్యదర్శిగా కొమిరె పవన్ కొమిరే అంబేద్కర్ లను ఎన్నుకోవడం జరిగింది. సలహాదారులుగా ఆకారపు వెంకటయ్య, మామిడి మల్లయ్య,



పంది సుధాకర్, పంది అవిలయ్య, అందే మైనర్, అందే జాన్ ప్రసాద్, ఎర్ర నరేష్,ఎర్ర రాంబాబు, దాసరి శ్రావణ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల మీదుగా ఉన్న 11 కెవి విద్యుత్తు లైన్లను తొలగించాలని మంత్రికి వినతి పత్రం అందజేసిన - యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ యాకూబ్





**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 29)**

నాగారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో ఊరు మధ్యలో ఇండ్ల మీదుగా వెళుతున్న 11 కేవీ విద్యుత్తు లైన్లను తొలగించాలని నాగారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ యాకూబ్ వలి రాష్ట్ర ఆర్ అండ్ బి మరియు సినిమాట్రోఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని బుధవారం ఇందిరా భవన్ లో ముఖాముఖి కార్యక్రమంలో కలిసి వినతి పత్రం అందచేశారు. దాదాపు 70 ఇండ్ల పై నుండి 11 కెవి విద్యుత్ లైన్లు ఉన్నాయని గాలి దుమార్లు వచ్చినప్పుడు వర్షాలు పడినప్పుడు లైన్లు ఒక దానికి ఒకటి తాకి మంటలు చలరేగడం వలన ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని మంత్రికి వివరించడం జరిగింది. అందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ సూర్యాపేట జిల్లా ఎస్ఇ తో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇండ్ల మధ్య నుండి తొలగించి అనువైన మార్గం ద్వారా విద్యుత్ లైన్లను తీసుకువెళ్లాలని ఆదేశించారని తెలిపారు. అందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ గచ్చిబౌలిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఇళ్ల మధ్యలో ఉన్న విద్యుత్ సమస్యను గురించి వినతిపత్రం అందించగా సానుకూలంగా స్పందించారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అక్బర్ పాషా,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మునిసిపాలిటీకి ప్రత్యేక అధికారి నియామకం చెయాలి...

**నమస్తే హైదరాబాద్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారికి ప్రతి మునిసిపాలిటీకి ప్రత్యేక అధికారి నియామకం కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 6 మున్సిపాలిటీలకు పర్యవేక్షణ అధికారిగా ఒక్కరే ఉండడం వల్ల మునిసిపాలిటీల సమర్థవంతమైన పాలనకు ఆటంకం ఏర్పడుతుందని ప్రతి మున్సిపాలిటీకి ప్రత్యేక అవసరాలు ప్రత్యేక సవాళ్లు ఉంటాయని అందువల్ల ఒక్కో మున్సిపాలిటీకి ఒక అధికారిని నియమించడం వల్ల పాలన నాణ్యత పెరుగుతుందని ప్రజల అవసరాలు సమర్థవంతంగా తీర్చడానికి వెంటనే తగిన చర్యలు తీసుకోగలరని అన్నారు, ఈ కార్యక్రమంలో వేముల అశోక్, మాజీ భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఉట్కూరి అశోక్ గౌడ్ ,జిల్లా నాయకులు ఏలే చంద్రశేఖర్,జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పన్నల



చంద్రశేఖర్,భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరామ్, భువనగిరి మాజీ కౌన్సిలర్లు: శ్రీ మతి జనగాం కవిత , బొర్ర రాకేష్ ,ఉదయగిరి విజయ్ ,శ్రీమతి ఉదరి లక్ష్మి , శ్రీమతి నల్ల మాస సుమా మరియు జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్ , భువనగిరి మండల అధ్యక్షులు సి హెచ్ సురేష్ రెడ్డి, మంగు నర్సింహ రావు తదితరులు పాల్గొన్నారు

# చాలా బాధాకరం..

ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట ఘటన, ప్రస్తుత పరిణామాలపై ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. కుంభమేళాలో జరిగిన దుర్ఘటన బాధాకరం అంటూ పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన భక్తులకు తన సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని చెప్పారు. బాధితులకు సాధ్యమైనంతగా అధికార యంత్రాంగం సాయం చేస్తోందన్నారు.యూపీ సీఎం యోగితో మాట్లాడుతున్నానని మోదీ చెప్పారు.

# టూరిజంపై ఫోకస్.

ఆ సమీప పర్యాటక ప్రాంతాలు, ఆలయాలను కలుపుతూ ఒక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా వారికి సీఎం సూచించారు. ఆ క్రమంలో ఫిబ్రవరి 10వ తేదీ లోపు పూర్తి టూరిజం పాలసీని సిద్ధం చేయాలని ఉన్నతాధికారులకు ఆయన గడువు విధించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో టూరిజం పాలసీ విధి విధానాలు ఖరారు చేసేందుకు పలు శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. అందులోభాగంగా దేశ, విదేశాల్లోని బెస్ట్ పాలసీలను అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పాలసీని రూపొందించాలని చెప్పారు.

# పంచాయితీ ఎన్నికలపై ప్రభుత్వం తర్జన భర్జన

తర్వాత ఎన్నికల నిర్వహణకు వెళ్లాలని నిర్ణయించింది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (బుధవారం) సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే గురించి చర్చించారు. ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులను సీఎం అభినందించారు. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. కులగణను సంబంధించిన ముసాయిదా సిద్ధమైనప్పటికీ ఇంకా ఫైనల్ రిపోర్టును డెడికేషన్ కమిషన్ ఇవ్వలేదు. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది.

## సేవ్ వాటర్, ప్లాస్టిక్ నియంత్రణ, చెట్ల పెంపకం, పర్యావరణ రక్షణకై సమావేశం



**ఘట్కేసార్ జనవరి 29 (నమస్తే హైదరాబాద్)**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసార్ మున్సిపల్ పరిధిలో సంఘ విభాగ్ ఎం ఎన్ ఆర్ నైర్, శ్రీకాంత్, మమత ఆధ్వర్యంలో సేవ్ వాటర్, ప్లాస్టిక్ నియత్రణ, చెట్ల పెంపకం, పర్యావరణ రక్షణ కోసం సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఈ నాలుగు విషయాలు చాలా ముఖ్యం అయినవి అని, వాటిపై అవగాహన నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు. అందరూ తమకు తోచిన రీతిలో ముందుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, ఎక్స ఎంపీపీ – బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఎక్స్ వార్డ్ మెంబర్ చంద్రశేఖర్,బీజేపీ నాయకులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, చెల్లక శ్రీధర్ , అనిల్ గౌడ్ గారు , స్నేహ, పుష్ప , చందు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహా సంగమం.. కుంభమేళాకు పోటెత్తిన భక్తులు..

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తున్నారు. జనవరి 29 బుధవారం మౌని అమావాస్య ప్రభావంతో భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. బుధవారం ఒక్కరోజే సాయంత్రం నాలుగు గంటల వరకు త్రివేణి సంగమంలో అమృతస్నానాలు చేసిన భక్తుల సంఖ్య 6 కోట్లు దాటింది. మొత్తంగా కుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్య 8 కోట్లు దాటవచ్చని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.ఇదిలా ఉంటే, మహా కుంభమేళా లో అపశ్రుతి చోటు చేసుకుంది. మౌని అమావాస్య సందర్భంగా విపరీతమైన రద్దీ నెలకొనడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సుమారు 30 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. మరో 100 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. వెంటనే స్పందించిన సిబ్బంది వారిని అంబులెన్సుల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు.

# నగర అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ల సేవలు అమూల్యమైనవి...

పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.





**మేడిపల్లి ( నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో సీనియర్ సిటిజెన్స్ చేస్తున్న సేవలు, వారి సలహాలు,సూచనలు అమూల్యమైనవని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్ అస్సోసియేషన్ అధ్యక్షులు పీ.నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మేయర్ పాల్గొన్నారు. వృద్ధులు తమ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో సూచనలు, సలహలు ఇచ్చారు. ఎన్నో సంవత్సలుగా ఎదురుచూస్తున్న శాశ్వత భవనం కల త్వరలోనే నెరవేరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందులో భాగంగా పాలక మండలి సుమారు రూ.30లక్షలతో తీర్మాణం చేయడం జరిగిందని త్వరలోనే నిర్మాణానికి అవసరమైన కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలకు సేవ చేసే అవకాశం కలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ సీనియర్ సిటిజెన్ భవన నిర్మాణానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.అనంతరం శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి, అస్సోసియేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణ రెడ్డి,ఉపాధ్యక్షులు నరేందర్,ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడు సత్తయ్యకు ఉపాధి కల్పిస్తున్న గిరుక తాడి చెట్టు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కోతి సత్తయ్య గౌడ్ కు గత ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన గిరక తాళ్లు తన ఇంటి దగ్గర భూమిలో నాటి పెట్టాడు. గిరుక తాళ్లకు నీళ్లు పోసి చెట్లు కల్లు గీసే స్థాయికి చేరింది. గీత కార్మికునికి ఉపాధి కల్పిస్తున్నది. ఆ గీత కార్మికుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భువనగిరిలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయాలి -పద్మశాలి సంఘం



**నమస్తే హైదరాబాద్ :** తొలి దశ తెలంగాణ ఉద్యమ కారుడు, తొలి దశ నుండి మలిదశ వరకు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా పోరాడిన మహోన్నత వ్యక్తి ఆచార్య కుండా లక్ష్మణ్ బాపూజీ కాన్స్య విగ్రహాన్ని భువనగిరిలో ఏర్పాటు చేయాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతు రావు కు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని సైతం రాజీనామా చేసిన పోరాట యోధుడు అన్నారు.అధికారులు ఆయన విగ్రహాన్ని అధికారికంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఎల్లప్పుడూ ప్రజల శ్రేయస్సు కోరే మహనీయుడని, అదేవిధంగా ప్రజలకు ఏనా లేని సేవలు అందించి ప్రజలు గుండెలు ప్రత్యేక స్థానం సంపాదించాలని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బాల్ నర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బింగి వైకుంఠం, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్, జిల్లా కోశాధికారి శ్రీరామ్,సత్తయ్య, బింగి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు రద్దు.? రైల్వేశాఖ క్లారిటీ ఇదిగో

ప్రయాగ్‌రాజ్‌కు జన ప్రవాహం పోటెత్తింది. ఎటుచూసినా జనమే జనం. ఇసుకేస్తే రాలనంత జనం అక్కడ కనిపిస్తున్నారు. వేలు, లక్షలు కాదు.. ఏకంగా కోట్ల జనం పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మరి తొక్కిసలాట నేపథ్యంలో రైల్వే శాఖ ట్రైన్స్ తగ్గించిందా? దీనికి సంబంధించి వివరాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా..తొక్కిసలాట నేపథ్యంలో మహా కుంభమేళా స్పెషల్ ట్రైన్స్ రద్దు చేశారంటూ వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని పేర్కొంది రైల్వేశాఖ. కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు రద్దు చేయలేదని.. చేయబోమంటూ ప్రకటించింది. ప్రయాగ్‌రాజ్ స్టేషన్ నుంచి 360 రైళ్లను నడుపుతున్ననట్లు వెల్లడించింది. కాగా, తొక్కిసలాట నేపథ్యంలో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మాట్లాడారు యుపీ సీఎం యోగి ఆదిత్యనాథ్. వీలైనన్ని ఎక్కువ రైళ్లు నడపాలని కేంద్ర మంత్రిని యోగి కోరారు. ప్రయాగ్‌రాజ్ నుంచి ప్రతి 4 నిమిషాలకో ట్రైన్ నడుపుతున్నట్లు రైల్వేశాఖ ప్రకటనలో తెలిపింది. అలాగే రద్దీని నియంత్రించేందుకు మహా కుంభమేళాకు దక్షిణ మధ్య రైల్వే మరిన్ని స్పెషల్ ట్రైన్స్‌ను పట్టాలెక్కిస్తోంది.మరోవైపు మౌని అమావాస్య నాడు ప్రయాగ్‌రాజ్ కుంభమేళా జనసంద్రంగా మారింది. ఇవాళ ఒక్కరోజే 5 కోట్ల 4 లక్షల మందికి పైగా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేశారు. మధ్యాహ్నం 2 గంటల తరువాత సాధువుల అమృత్ స్నాన్ వైభవంగా తిరిగి ప్రారంభమయ్యింది. అధికారులకు సాధువులు , సంతువులు పూర్తిగా సహకరిస్తున్నారు. 13 అఖాడాలకు చెందిన సాధువులు పుష్కర ఘాట్లకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. నాగ సాధువుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. పుష్కర ఘాట్లన్నీ స్వామీజీలతో నిండిపోయాయి. ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# జాతీయ అభివృద్ధికి బ్లూప్రింట్ రెఢీ..

దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్నారు. బడ్జెట్ సమయంలో, ప్రజలు స్టాక్ మార్కెట్‌పై కూడా నిఘా ఉంచారు. మన కేంద్రబడ్జెట్.. ఎన్నో ఆశలు.. మరెన్నో అంచనాలు.. ఇంకెన్నో సంకేతాలతో బడ్జెట్ 2025 రాబోతోంది. ఏ రంగానికి ఎంత కేటాయిస్తారో ఇప్పటికే నిపుణులు ఓ అంచనాకొస్తున్నారు. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం చాలా ముఖ్యమైన మార్పుల దిశగా పయనించవచ్చని తెలుస్తోంది.కొత్త సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్సైంది. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగనున్నాయి. రెండో విడత సమావేశాలను దాదాపు నెల రోజుల విరామం తర్వాత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నారు.

మొదటి విడత సమావేశాల తొలిరోజు జనవరి 31న లోక్‌సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. ఇక ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2025-26కు సంబంధించి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. నిర్మల సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది 8వసారి. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఎన్డీయే సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ బడ్జెట్‌పై కేంద్రం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది.ఈసారి పార్లమెంట్ సెషన్ మధ్యలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, ఫలితాలు వెలువడనుండటంతో ఈ సమావేశాలపై మరింత ఆసక్తి నెలకొంది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, బడ్జెట్‌లో ఢిల్లీ కేంద్రంగా ఎలాంటి ప్రకటనలు చేయకూడదని.. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇక ఈ ఏడాది కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వాటికి పెద్దపీఠ వేసే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరలో బీహార్ ఎన్నికలు జరగనున్నందున, రెండు మిత్రపక్షాలు జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ రెండూ రాష్ట్రానికి కీలకమైన ప్రకటనల కోసం ఆశిస్తున్నాయి. అలాగే.. బడ్జెట్?పై ఆశలు పెట్టుకున్న వేతన జీవులు, రైతులు, కార్మికులు.. కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఎదురుచూస్తున్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పరిమితి పరిధిని కూడా కేంద్ర ప్రభుత్వం పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ముఖ్యంగా వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తారన్న చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా రైతుల నుంచి కొన్ని డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎంఎస్‌పీపై కేంద్రం ఈదఫా బడ్జెట్‌లో తీపికబురు చెబుతుందన్న ఆశతో రైతాంగం ఉంది. ఈసారి కేంద్రబడ్జెట్ రైతుసంక్షేమంగా ఉండొచ్చని విశ్లేషణలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకుంది రైతాంగం. అన్నదాత ఆదాయాన్ని పెంచడంతో పాటు అనేక కీలకాంశాలు బడ్జెట్‌లో ఉండబోతున్నాయని తెలుస్తోంది.

భారతదేశ జనాభాలో 45 శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ఇది %+ఞా%కి 15 శాతానికి పైగా మాత్రమే దోహదపడుతుంది. ఇందులో వ్యవసాయ వాటా పెంపునకు సంబంధించిన ప్రధాన ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఇటీవల, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా రైతుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇందులో రైతులు తమ డిమాండ్లను ముందుకు తెచ్చారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం.. స్థిరమైన ధరల ఆధారంగా భారత వ్యవసాయ రంగం గత ఐదేళ్లలో ఏటా సగటున 4.18 శాతం వృద్ధిని సాధించింది.

మరోవైపు దేశంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎస్ఎంపీ కనీస మద్దతు ధరకోసం పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో వేలాదిమంది రైతులు నిత్యం నిరసనలు జరుపుతున్న పరిస్థితి. ప్రభుత్వం కనీస మద్దతు ధరకి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని రైతులు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. బడ్జెట్ నేపద్యంలో అందరి దృష్టి ఇప్పుడు %మీక్రా%పైనే ఉంది. అలాగే రానున్న బడ్జెట్‌పై రైతుల్లో కూడా ఆశలు ఉన్నాయి. తక్కువ వడ్డీకే రుణాలు అందజేయాలని రైతులు కోరుతున్నారు. అంతే కాకుండా పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని రెట్టింపు చేసి పన్నులు తగ్గించాలని కోరుతున్నారు. మార్కెట్ సంస్కరణల ద్వారా రైతుల స్థితిగతులను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని%ౌా% కేంద్ర బడ్జెట్‌లో దేశంలోని రైతులు తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతున్నారు.

అయితే రైతు డిమాండ్లపై కేంద్రం ఇప్పటికే దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితికి సంబంధించికూడా గుడ్‌న్యూస్ కేంద్రం చెప్పనుందని టాక్. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా అందించే రుణ పరిమితిని రూ.5లక్షలకు పెంచే అవకాశం ఉంది., రైతులకు ఆపన్న హస్తంగా ఉంటోంది కిసాన్ క్రెడిట్ కార్డ్ . ఈ కార్డు ద్వారా రైతులకు రుణాన్ని పలు దఫాలుగా ఇస్తారు. ప్రస్తుతం ఈ పరిమితి రూ.3 లక్షలుగా ఉంది. అయితే రాబోయే బడ్జెట్ లో ఈ లిమిట్ ను మరో 2 లక్షలు పెంచి మొత్తం 5 లక్షలుగా నిర్ణయించే ఆలోచనలు చేస్తున్నట్టు సమాచారం. ఇది రైతులకు చాలా ఉపయోగపడనుంది. మరీ ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఎంతో సహాయపడుతుంది. దీని ద్వారా గ్రామాల ఆర్థిక వ్యవస్థలోనూ అభివృద్ధి పెరుగుతుంది.

వ్యవసాయరంగం అభివృద్ధికి ప్రభుత్వం గత ఏడాది కంటే 15 శాతం అధికంగా రూ.1.75 లక్షల కోట్లు కేటాయించవచ్చని అంచనా. దేశంలో వ్యవసాయోత్పత్తుల సరఫరాను పెంచడంతో పాటు ఎగుమతులపై ఎక్కువ ప్రాధాన్యతను బడ్జెట్ లో ఆలోచించవచ్చు. 2030 నాటికి కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను 50 బిలియన్ డాలర్ల నుంచి 80 బిలియన్ డాలర్లకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక వేతనజీవులూ.. మీకోసమే ఈ వార్త. కేంద్ర బడ్జెట్ అనగానే, మనకేమీ ఉండదని రొటీన్‌గా అనుకోకండి. ఏమో గుర్రం ఎగరావచ్చు అనుకోండి. ఎందుకంటే, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ధమాకా న్యూస్ రెడీ చేస్తున్నారు. బడ్జెట్‌కు ముందే హల్వా టేస్ట్.. మనం కూడా చూడొచ్చని ఢిల్లీ నుంచి కథనాలు గుప్పుమంటున్నాయి.

ఫిబ్రవరి ఒకటోతేదీన కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు గుడ్‌న్యూస్ వస్తుందా? ఇప్పుడే ఢిల్లీ నుంచి మన గల్లీదాకా ఇదే ఇంట్రస్టింగ్ న్యూస్ ఇదే. మధ్యతరగతిపై ధరలభారాన్ని తగ్గించి, వినిమయాన్ని పెంచేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తు చేస్తున్నారు.



# అర్జిత్ సింగ్?కు పద్మశ్రీ అవార్డ్..

కొద్ది రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను పౌర పురస్కారాలుగా ప్రకటించింది. 7 మందికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీలను ప్రకటించారు. వివిధ రంగాల్లో ఘనత సాధించిన ప్రముఖులకు ఈ పురస్కారాలను అనౌన్స్ చేశారు. . 'పద్మశ్రీ' అవార్డు పద్మ అవార్డులలో మొదటిది. కొంతమంది యువకులు లేదా మధ్య వయస్కులకు కూడా ఇవ్వబడుతుంది. ఇది కూడా ఇంతకు ముందు ఇచ్చారు. ఈసారి 113 మంది సాధకులకు పద్మశ్రీ అవార్డులు ప్రకటించగా.. అందులో బాలీవుడ్ సింగర్ అర్జిత్ సింగ్ సైతం ఉన్నారు. అయితే అతడికి పద్మ శ్రీ అవార్డ్ రావడం పై మరో సింగర్ కడుపు మంట బయటపెట్టారని ప్రచారం నడుస్తుంది.అరిజిత్ సింగ్‌కు పద్మశ్రీ అవార్డు ప్రకటించిన తర్వాత. పద్మ అవార్డులు అందుకోని భారతీయ గాయకుల జాబితాను సోనూ నిగమ్ వీడియోలో అందించారు. ఇలాంటి గొప్ప గాయకులకు, సీనియర్ గాయకులకు పరోక్షంగా ఇవ్వలేని పద్మశ్రీ అవార్డు కొన్నేళ్ల క్రితం వచ్చిన అరిజిత్ సింగ్ కు దక్కిందన్నారు. మొత్తం ప్రపంచంలోని గాయకులకు స్ఫూర్తినిచ్చే ఇద్దరు గాయకులు ఉన్నారని సోనూ నిగమ్ వీడియోలో మాట్లాడారు. వారిలో ఒకరు పద్మశ్రీ అవార్డు పొందారు, అది మహమ్మద్ రఫీ. మరో గాయకుడు పద్మశ్రీ కూడా అందుకోలేదు, అతనే కిషోర్ కుమార్' అని సోనూ నిగమ్ అన్నారు. అతను మరికొంత మంది గాయకుల జాబితాను కొనసాగించాడు. 'అల్కా యాగ్నిక్ కెరీర్ చాలా కాలం, అద్భుతమైనది, కానీ ఆమెకు ఇప్పటివరకు ఏమీ రాలేదు. శ్రేయా ఘోషల్ కూడా చాలా ఏళ్లుగా కళాసేవ చేస్తోంది, ఆమెకు కూడా పద్మ అవార్డు రావాల్సి ఉంది. సునిధి చౌహాన్ మొత్తం తరం గాయకులను కూడా ప్రేరేపించింది, ఆమెకు ఏ అవార్డు రాలేదు, ఆమె కూడా దానిని పొందాలి.



ఏ రంగంలో అయినా సరే. అది గానం, నటన, క్రీడలు, సైన్స్, సాహిత్యం కావచ్చు. అర్హులకు గౌరవం లభించాలి. మరే ఇతర ప్రముఖులకైనా గౌరవం లభించలేదని మీరు భావిస్తే, వారి పేరును ఈ వీడియో క్రింద కామెంట్‌లో పెట్టండి. మా జ్ఞానాన్ని పెంచుకోండి అని సోనూ నిగమ్ అన్నారు. సోనూ నిగమ్ చెప్పినట్లుగా, గాన రంగంలో చాలా మంది దిగ్గజాలు ఉన్నారు, వారు ఇంకా ఎటువంటి గౌరవం లేదా అవార్డులు పొందలేదు. ముఖ్యంగా గాయకులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. అరిజిత్ సింగ్ చాలా మంచి గాయకుడు, అతను వేలాది మందికి స్ఫూర్తినిచ్చాడు, కానీ అతని కంటే సీనియర్లు, ప్రతిభావంతులైన గాయకులు చాలా మంది ఉన్నప్పుడు నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటు అని అన్నారు.

# డయాబెటిస్ డైట్‌లో చింతపండు..!

చింతపండుతో ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో పీచు, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్-బి, విటమిన్-సి వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఈ పోషకాలు ఆరోగ్యకరమైన జీవన విధానంలో చాలా అవసరమైనవి. దీని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.డయాబెటిస్ వారికి చింతపండు

డయాబెటిస్ బాధితులు చింతపండు తీసుకోవడం మంచిదని అంటున్నారు వైద్య నిపుణులు. చింతపండు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుందట. ఇది టైప్-2 డయాబెటిస్ ఉన్నవారికి ప్రత్యేకంగా ఉపయోగకరంగా ఉంటుంది అంటున్నారు. చింతపండులోని ఫైబర్, హైడ్రాక్సీసిట్రిక్ యాసిడ్ (%ఎజూ%) వంటి పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేయడంలో సహాయపడతాయట.

ఇన్‌సులిన్ పెంపు

2018లో జర్నల్ ఆఫ్ మెడిసినల్ ఫుడ్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. చింతపండు టైప్-2 డయాబెటిస్ రోగులలో ఇన్‌సులిన్ సామర్థ్యాన్ని పెంచుతుందని పేర్కొంది. దీని వల్ల శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడం కూడా సాధ్యమవుతుంది.లిమిటెడ్ గా చింతపండు చింతపండు ప్రయోజనకరమైనప్పటికీ దాన్ని లిమిటెడ్ గా తీసుకోవడం మంచిది. దీని అధిక వాడకం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు చింతపండును లిమిటెడ్ గా తీసుకోవాలి.



ఇతర ఆరోగ్య ప్రయోజనాలు

చింతపండు శరీరంలోని ఖనిజాలను గ్రహించడంలో సహాయపడుతుంది. అలాగే చింతపండు అనేక జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలను నివారించేందుకు ఇది చాలా ఉపయోగపడుతుంది.

# కోహ్లీ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్.. 4 ఏళ్ల తర్వాత ఊహించని షాక్..?

విరాట్ కోహ్లీ ఒకప్పుడు ఫాబ్ ఫోర్‌లో అత్యధిక టెస్టు సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్. కానీ, గత నాలుగేళ్లలో అతను అగ్రస్థానం నుంచి చివరి స్థానానికి పడిపోయాడు. కాగా, నాలుగేళ్ల క్రితం చివరి స్థానంలో ఉన్న జో రూట్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఫాబ్ ఫోర్‌లో ప్రపంచంలోని నలుగురు పవర్ ఫుల్ బ్యాట్స్‌మెన్‌లు ఉన్నారు. భారత ఆటగాడు విరాట్ కోహ్లీ, ఆస్ట్రేలియా ఆటగాడు స్టీవ్ స్మిత్, న్యూజిలాండ్‌కు చెందిన కేన్ విలియమ్సన్, ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ ఉన్నారు.జనవరి 1, 2021 వరకు, అత్యధిక టెస్ట్ సెంచరీలు చేసిన ఫాబ్ ఫోర్‌లో విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. కానీ, జనవరి 29, 2025 నాటికి అతను ఈ జాబితాలో చివరి స్థానానికి చేరుకున్నాడు.

జనవరి 2021 వరకు, అతను 147 ఇన్నింగ్స్‌లలో 27 టెస్ట్ సెంచరీలను కలిగి ఉన్నాడు. అయితే ఆ తర్వాత అతను రాబోయే నాలుగేళ్లలో మరో మూడు సెంచరీలు మాత్రమే సాధించగలిగాడు. ఇప్పుడు అతని వద్ద 210 ఇన్నింగ్స్‌లలో కేవలం 30 సెంచరీలు మాత్రమే ఉన్నాయి. జనవరి 2021 వరకు, స్టీవ్ స్మిత్ 135 ఇన్నింగ్స్‌లలో 26 సెంచరీలతో రెండవ స్థానంలో ఉన్నాడు. అతను 205 ఇన్నింగ్స్‌లలో 35 సెంచరీలతో రెండవ స్థానంలో ఉన్నాడు.


కేన్ విలియమ్సన్ 143 ఇన్నింగ్స్‌ల్లో 23 సెంచరీలతో మూడో స్థానంలో ఉండగా, ప్రస్తుతం 186 ఇన్నింగ్స్‌ల్లో 33 సెంచరీలతో మూడో స్థానంలో ఉన్నాడు.జనవరి 2021కి ముందు, జో రూట్ 177 ఇన్నింగ్స్‌లలో 17 టెస్టు సెంచరీలతో చివరి స్థానంలో అంటే నాల్గవ స్థానంలో ఉన్నాడు. కానీ, జనవరి 29, 2025 నాటికి అతను 278 ఇన్నింగ్స్‌లలో 36 సెంచరీలతో అగ్రస్థానానికి చేరుకున్నాడు.



# ఎలక్ట్రిక్ బైక్ అంటే ఇలా ఉండాలి.. ధర తక్కేవే..

భారతదేశంలో ఇప్పుడు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ప్రజలు ఇప్పుడు పెట్రోల్ మోడళ్లకు బదులుగా %జుం%లకు మారుతున్నారు. దీనికి ప్రధాన కారణం వాటి ధర తక్కువగా ఉండడమే. అయినప్పటికీ, ఎలక్ట్రిక్ బైక్‌లతో పోలిస్తే మీరు ఎలక్ట్రిక్ స్కూటర్ల అనేక ఎంపికలను సులభంగా పొందుతారు. అయితే ఎలక్ట్రిక్ బైక్‌లను మాత్రమే నడపాలనుకునే వారికి, ఒబెన్ రోర్ ఈజెడ్ బైక్ బెస్ట్ ఆప్షన్ అని నిరూపించవచ్చు. ఇది మూడు ఆప్షన్‌లలో అందుబాటులో ఉంది. 125%షెష%, అంతకంటే ఎక్కువ కెపాసిటీ ఉన్న ప్రస్తుత బైక్‌లతో పోల్చితే, ఇది చౌకగా ఉండటమే కాకుండా రోజువారీగా చాలా సరసమైనది. దీని ఫీచర్లు, ధర గురించి తెలుసుకుందాం. ఈ బైక్‌ను రోజువారీ ఉపయోగం కోసం తయారు చేసినట్లు కంపెనీ పేర్కొంది. దీన్ని తరచుగా ఛార్జ్ చేయాల్సిన అవసరం ఉండదు. ఇందులో 3 ఇష్షన్లు అందుబాటులో ఉన్నాయి. మీరు మీ అవసరాన్ని బట్టి మోడల్‌ను ఎంచుకోవచ్చు. ఉపయోగించుకోవచ్చు. %=శీతీతీ జ్ఞ% శ్రేణి పెట్రోప్ బైక్‌లు (125%షెష%, అంతకంటే ఎక్కువ) అందుబాటులో ఉన్నాయి. 3 రైడింగ్ మోడ్‌లు

ఒబాన్ రోర్ ఈజీ బైక్‌లో 3 రైడింగ్ మోడ్‌లు ఉన్నాయి. ఇది రైడ్ నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఈ బైక్‌ను ఎలక్ట్రో అంబర్, సర్జ్ సియాన్, లూమినా గ్రీన్, ఫోటాన్ వైట్ రంగులలో కొనుగోలు చేయవచ్చు. బైక్‌లోని అన్ని రంగులు యువతను దృష్టిలో ఉంచుకుని తయారు చేశారు. ఈ బైక్ %గూ=ఠ%



ఫ్రేమ్‌వర్క్‌పై నిర్మించారు. అంతే కాకుండా జియో ఫెన్సింగ్, థెఫ్ట్ ప్రొటెక్షన్, అన్‌లాక్ బై యాప్, డయాగ్నస్టిక్ అలర్ట్ సిస్టమ్ వంటి ఫీచర్లు ఈ బైక్‌లో ఉన్నాయి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..